

విజన్ పక్షం

PRGI.TGBIL/26/A0206



భూమికి పెరుగుతున్న ముప్పు.. 9 వ్యవస్థల్లో ఇప్పటికే ఏడు కీలక పరిమితులు దాటేశాయి!

సంపుటి:-01, సంచిక:-127, శుక్రవారం 02-10-2026, పేజీలు:-4, వెల: 2/-, ఎడిటర్:- ఎల్లని రాజేశ్వర్ గౌడ్ , పబ్లిషర్స్ : తెలంగాణ , ఆంధ్రప్రదేశ్

ఇరాక్‌పై అమెరికా, సౌదీ సంయుక్త దాడులు

- ఇరాక్‌లో ఇరాన్ అనుకూల గ్రూపులపై అమెరికా, సౌదీ అరేబియా వైమానిక దాడులు
- డ్రోన్ దాడులకు ప్రతీకారంగానే ఈ చర్యలని ప్రకటించిన అమెరికా సెంట్రల్ కమాండ్
- ఇరాన్ ప్రయోగించిన బాలిస్టిక్ క్షిపణులను విజయవంతంగా అడ్డుకున్న అమెరికా బలగాలు
- పశ్చిమాసియాలో 20కి పైగా అమెరికా యుద్ధ నౌకల మోహరింపు
- దాడులు ఆపకపోతే మరిన్ని సైనిక చర్యలు తప్పవని ఇరాన్‌కు హెచ్చరిక



పశ్చిమాసియాలో మరోసారి యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. తమ సైనికులు, సౌదీ అరేబియా ఇంధన వనరులే లక్ష్యంగా ఇరాన్ అనుకూల గ్రూపులు జరిపిన డ్రోన్ దాడులకు ప్రతిగా అమెరికా, సౌదీ అరేబియా బలగాలు సంయుక్త దాడులు చేపట్టాయి. తూర్పు ఇరాక్‌లోని ఇరాన్ మద్దతున్న గ్రూపులకు - మిగతా 2 లో

'పీఓకే నిరసనకారులు కూడా భారత్‌లాంటి శత్రువులే'

నోరుపారేసుకున్న పాక్ రక్షణ మంత్రి

- పీఓకే నిరసనకారులపై ఖవాజా ఆసిఫ్ వివాదాస్పద వ్యాఖ్యలు
- 'భారత్‌లాంటి శత్రువులే' అంటూ నోరుపారేసుకున్న రక్షణ మంత్రి
- పాక్ భద్రతా బలగాల కాల్పుల్లో 32 మంది మృతి
- ఇప్పటివరకు 90 మందికిపైగా మృతి చెందినట్లు నివేదికలు
- ఈ తరుణంలో ఖవాజా వ్యాఖ్యలపై తీవ్ర విమర్శలు



పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)లో కొనసాగుతున్న ఉద్రిక్తతల మధ్య పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ చేసిన వ్యాఖ్యలు మరోసారి తీవ్ర వివాదానికి దారితీశాయి. పీఓకేలో నిరసనలు చేపడుతున్న వారిని భారత్‌తో సమానంగా - మిగతా 2 లో

'గజ్వేల్ గడీ' తర్వాత ఇప్పుడు

'సిరిసిల్ల గడీ'ని కూలుస్తాం

- రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు
- కేటీఆర్‌పై సీఎం రేవంత్ తీవ్ర విమర్శలు
- సిరిసిల్లకు రూ.1,500 కోట్ల కేటాయింపు
- కాంగ్రెస్ నేతకు మంత్రి పదవి హామీ
- బతుకమ్మ చీరలపై కమీషన్ల ఆరోపణలు
- దళితుల అంశంలో బీఆర్ఎస్‌పై విమర్శలు



సిరిసిల్లలో జరిగిన బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు.

నీటి చుక్క వాడకుండా అత్యధిక ధాన్యం పండించిన తెలంగాణ



- కాళేశ్వరం విషయంలో బిఆర్ఎస్ పార్టీ బూటకపు ప్రచారం చేస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు
- మేడిగడ్డ బ్యారేజ్ నుంచి కన్నెపల్లి పంపు హౌస్‌కు18 కిలోమీటర్ల దూరం ఉందన్నారు
- అన్నారం బ్యారేజ్‌కి రంధ్రాలు ఉన్నాయని CWPRS రిపోర్ట్ ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు.

కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి నీటి చుక్క కూడా వాడకుండా భారతదేశంలోనే అత్యధికంగా ధాన్యం పండించిన రాష్ట్రం తెలంగాణ అని - మిగతా 2 లో

రేవంత్, కిషన్ రెడ్డి కారణంగా సింగరేణి అస్తిత్వం ప్రమాదంలో పడింది



- సింగరేణికే బొగ్గు బ్లాకులు కేటాయించాలనే విన్నపాలను పట్టించుకోవడం లేదన్న కవిత
- టీఎస్ జెన్‌కోను రంగంలోకి దింపడం వెనుక మర్మం ఏమిటని ప్రశ్న
- ప్రైవేటు సంస్థలకు అప్పగించేందుకు డ్రామా ఆడుతున్నారని విమర్శ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిల తీరు వల్ల తెలంగాణకే - మిగతా 2 లో

పేరు మార్చినంత మాత్రాన సిద్ధాంతం, నాయకత్వం మారదు



- తెలుగు గడ్డపై పుట్టిన పార్టీ జాతీయ స్థాయికి ఎందుకు విస్తరించకూడదన్న కేటీఆర్
- నా పేరు షారుఖ్ ఖాన్ అని పెట్టుకుంటే షారుఖ్ అవుతానా? అని ప్రశ్న
- తదుపరి సీఎం కేసీఆర్ అని ధీమా

పార్టీ పేరును టీఆర్ఎస్ నుంచి బీఆర్ఎస్‌గా మార్చినంత మాత్రాన తమ సిద్ధాంతం, ఆలోచనా విధానం, నాయకత్వం మారబోవని బీఆర్ఎస్ - మిగతా 2 లో

రష్యన్ చౌక ఆయిల్‌పై టారిఫ్‌లు?

అమెరికా బిల్లుతో భారత్‌కు చిక్కులు!

- రష్యాపై కఠిన ఆంక్షల కోసం అమెరికా సెనేట్‌లో కీలక బిల్లు
- రష్యా నుంచి చమురు కొనే దేశాలపై 100 శాతం టారిఫ్‌లకు అవకాశం
- భారీగా రష్యా చమురు కొంటున్న భారత్‌పై తీవ్ర ప్రభావం పడే ఛాన్స్
- ఇంకా చట్టంగా మారని బిల్లు.. తుది నిర్ణయం అధ్యక్షుడిదే
- కొందరు చట్టసభ్యుల నుంచి వ్యతిరేకత.. బిల్లు భవిష్యత్తుపై అనిశ్చితి




రష్యాను ఆర్థికంగా దెబ్బతీయడమే లక్ష్యంగా అమెరికా సెనేట్ కీలక అడుగులు వేస్తోంది. ఉక్రెయిన్‌పై యుద్ధం నేపథ్యంలో రష్యాపై కఠిన ఆంక్షలు విధించేందుకు ఉద్దేశించిన ఒక బిల్లుపై ఓటింగ్ జరపనుంది. ఈ బిల్లు చట్టంగా

రాజస్థాన్‌తో ఒప్పందం రద్దు చేయండి



- రాజస్థాన్‌కు 800 మెగావాట్ల విద్యుత్ కేటాయింపుపై తీవ్ర అభ్యంతరం
- తెలంగాణ వనరులతో ఇతర రాష్ట్రాలకు విద్యుత్ ఇవ్వడమేంటని ప్రశ్న
- రాష్ట్రంలో రైతులు కరెంట్ కోతలతో ఇబ్బంది పడుతున్నారని ఆరోపణ - మిగతా 2


ఉద్యోగాల భర్తీ నోటిఫికేషన్ పకడ్బందీగా ఉండాలి



- జాబ్ కేలండర్-2026 రెండో దశ ఉద్యోగాల భర్తీకి కొత్త తేదీ ఖరారు
- సెప్టెంబర్ 15న 3,168 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల
- 3, 4 దశల్లోని 5,369 పోస్టులకు అక్టోబర్ 15న ప్రకటన
- ఉద్యోగాల భర్తీలో ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలని అధికారులకు ఆదేశం
- మొత్తం 10,060 పోస్టుల భర్తీ ప్రక్రియను వేగవంతం చేయాలని నిర్ణయం

రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో ఎలాంటి న్యాయపరమైన, సాంకేతిక - మిగతా 2 లో

ఏపీలో యువత ఆగ్రహం కట్టలు తెంచుకుంది



- విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్
- అక్రమాలపై సమగ్ర సీబీఐ విచారణ జరిపించాలన్న వైసీపీ
- జిల్లా కేంద్రాల్లో వైసీపీ విద్యార్థి, యువజన విభాగాల నిరసనలు
- ప్రభుత్వం యువత భవిష్యత్తును నాశనం చేస్తోందని జగన్ ఆరోపణ

ఆంధ్రప్రదేశ్‌లో డీఎస్సీ ప్రశ్నపత్రం లీకేజీ, స్పోర్ట్స్ కోటాలో జరిగిన అన్యాయం యువతలో - మిగతా 2 లో

కాంగ్రెస్ పార్టీలోకి జగన్

చేరుతారంటూ ప్రచారం జరుగుతున్న వేళ

- మల్లు భట్టి కీలక వ్యాఖ్యలు!
- జగన్, మమత, పవార్ కాంగ్రెస్‌లోకి తిరిగి రావాలన్న మల్లు భట్టి
- కాంగ్రెస్‌ను వీడిన వారంతా వెనక్కి రావాలని పిలుపు
- సీఎం రేవంత్‌తో తనకు ఎలాంటి విభేదాలు లేవని స్పష్టీకరణ
- నేతలను కులం కోణంలో చూడకూడదని వ్యాఖ్య
- గ్యారెంటీ పథకాలు ఉచితాలు కావన్న డిప్యూటీ సీఎం



వైసీపీ అధినేత జగన్ తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి చేరే అవకాశాలున్నాయంటూ పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలు ఆసక్తిని

ఉద్యోగాల భర్తీ నోటిఫికేషన్ పకడ్బందీగా ఉండాలి

మొదటిపేజీ తరువాయి – సమస్యలు తలెత్తకుండా పకడ్బందీగా నోటిఫికేషన్లు విడుదల చేయాలని విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికారులను స్పష్టంగా ఆదేశించారు. జాబ్ కేలండర్–2026 అమలుపై ఆయన అధ్యక్షతన ఏర్పాటైన మంత్రుల బృందం బుధవారం ఉండవల్లిలోని ఆయన నివాసంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించింది. ఈ సమావేశానికి పలువురు మంత్రులు ఆన్‌లైన్ ద్వారా హాజరు కాగా, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సహా కీలక అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలోని వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులు, వాటి భర్తీకి అనుసరించాల్సిన విధివిధానాలపై అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రుల బృందానికి వివరించారు. జాబ్ కేలండర్–2026లో భాగంగా ప్రకటించిన 10,060 ఉద్యోగాలను మొత్తం నాలుగు దశల్లో భర్తీ చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగా తొలి దశలో వివిధ విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 1,523 అధ్యాపక పోస్టుల భర్తీకి ఈ ఏడాది మే 15నే నోటిఫికేషన్ జారీ చేసిన విషయాన్ని అధికారులు గుర్తు చేశారు. రెండో దశ కింద 3,168 పోస్టులకు వాస్తవానికి ఆగస్టు 15న నోటిఫికేషన్ విడుదల చేయాల్సి ఉంది. అయితే, రాష్ట్రపతి ఉత్తర్వుల అమలులో ఎదురైన కొన్ని సాంకేతిక ఇబ్బందులు, ఉద్యోగ సంఘాల నుంచి వచ్చిన వినతుల నేపథ్యంలో ఈ ప్రక్రియలో స్వల్ప జాప్యం జరిగింది. ఈ కారణాలను పరిగణనలోకి తీసుకున్న మంత్రుల బృందం, రెండో దశ నోటిఫికేషన్‌ను సెప్టెంబర్ 15న విడుదల చేయాలని నిర్ణయించింది.

3, 4 దశల నోటిఫికేషన్లు అక్టోబర్‌లో

జాబ్ కేలండర్‌ను వేగంగా పూర్తి చేసేందుకు వీలుగా మూడు, నాలుగు దశల ఉద్యోగాల భర్తీకి సంబంధించిన నోటిఫికేషన్‌ను ఒకేసారి అక్టోబర్ 15న విడుదల చేయాలని మంత్రి లోకేశ్ అధికారులను ఆదేశించారు. మూడో దశలో 2,388 పోస్టులు, నాలుగో దశలో 2,981 పోస్టులు భర్తీ చేయనున్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఆయా శాఖల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఖాళీలను భర్తీ చేయాలని, ఆ దిశగా అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. రెండో దశలో భర్తీ చేయనున్న 3,168 పోస్టుల్లో అత్యధికంగా 2,225 పోస్టులు హోంశాఖ పరిధిలోనే ఉన్నాయని అధికారులు తెలిపారు. గ్రూప్–1లో ప్రస్తుతం గుర్తించిన పోస్టుల సంఖ్యను మరింత పెంచాల్సిన అవసరం ఉందని మంత్రుల బృందం ఈ సందర్భంగా అభిప్రాయపడింది. మొత్తం 10,060 పోస్టుల భర్తీ ప్రక్రియలో ఎలాంటి వివాదాలకు తావివ్వకుండా, సకాలంలో పూర్తి చేసి, ప్రతి ఏటా జాబ్ కేలండర్ విడుదల చేసే సంప్రదాయాన్ని కొనసాగించాలని లోకేశ్ దిశానిర్దేశం చేశారు. జాబ్ కేలండర్–2026కు సంబంధించిన పూర్తిస్థాయి ఖాళీల వివరాలను ఈ నెల 6న జరగనున్న కేబినెట్ సమావేశం ముందు ఉంచనున్నట్లు తెలిపారు. ఈ సమీక్షలో మంత్రులు వంగలపూడి అనిత, పి. నారాయణ, కొండపల్లి శ్రీనివాస్, కందుల దుర్గేష్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్, జీఏడీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి షంషేర్ సింగ్ రావత్, పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఛైర్మన్ రాజీవ్ కుమార్ మీనా, ఆర్థికశాఖ కార్యదర్శి వినయ్ చంద్, ఏపీపీఎస్సీ కార్యదర్శి రవి సుభాష్ పాల్గొన్నారు.

ఏపీలో యువత ఆగ్రహం కట్టలు తెంచుకుంది

మొదటిపేజీ తరువాయి – వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా స్పందించారు. వైసీపీ విద్యార్థి, యువజన విభాగాల ఆధ్వర్యంలో నిరుద్యోగ యువత, ప్రజలతో కలిసి జిల్లా కేంద్రాల్లో నిర్వహించిన నిరసన ర్యాలీలు విజయవంతమయ్యాయని జగన్ తెలిపారు. డీఎస్సీ అక్రమాలకు పూర్తి బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని యువత బలంగా డిమాండ్ చేస్తోందని పేర్కొన్నారు. పేపర్ లీకేజీ నుంచి స్పోర్ట్స్ కోటా నియామకాల వరకు జరిగిన ప్రతి అక్రమంపై సమగ్ర సీబీఐ విచారణ జరిపించాలని ఆయన కోరారు. చంద్రబాబు ప్రభుత్వం లీకులు, అక్రమాలతో ప్రతిభావంతులైన యువత భవిష్యత్తును అంధకారం చేసిందని, వారిని రోడ్డున పడేసిందని జగన్ ఆరోపించారు. ఈ వ్యవహారంపై ముఖ్యమంత్రి చంద్రబాబు గానీ, మంత్రి లోకేశ్ గానీ నోరు మెదపకుండా ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన విమర్శించారు.

రైతులను ఆదుకోండి.. సీఎంకు సీపీఐ రామకృష్ణ వినతి

మొదటిపేజీ తరువాయి – మంగళవారం అమరావతిలోని సచివాలయంలో ఆయన ముఖ్యమంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితులను రామకృష్ణ ముఖ్యమంత్రికి వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 21 జిల్లాల్లో 54 శాతం లోటు వర్షపాతం నమోదైందని, 249 మండలాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని ఆయన పేర్కొన్నారు. దీనివల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారికి ప్రత్యామ్నాయ పంటల సాగు కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే, రాష్ట్రంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ప్రభుత్వం తక్షణమే స్పందించి తగు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. రామకృష్ణ విన్నపంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారు. ఎల్‌నినో ప్రభావంపై ప్రభుత్వం ఇప్పటికే ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన తెలిపారు. తాగునీటి సమస్య తలెత్తకుండా అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసినట్లు చెప్పారు. ఆగస్టు 3వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. రామకృష్ణ ప్రస్తావించిన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పూర్తిస్థాయిలో కృషి చేస్తుందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

రేవంత్, కిషన్ రెడ్డి కారణంగా సింగరేణి అస్తిత్వం ప్రమాదంలో పడింది

మొదటిపేజీ తరువాయి – గర్వకారణమైన సింగరేణి సంస్థ తన అస్తిత్వాన్ని, ఉనికిని కోల్పోయే ప్రమాదంలో పడిందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బహిరంగ వేలం ద్వారా కాకుండా నేరుగా సింగరేణి సంస్థకే బొగ్గు బ్లాకులను కేటాయించాలన్న విజ్ఞప్తులను పట్టించుకోకుండా... మణుగూరు పీకేవోసీపీ (ఘాఖూజా) బొగ్గు బ్లాక్ వేలం నిర్వహించడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని ఆమె ఆరోపించారు. సింగరేణి నేరుగా వేలంలో పాల్గొంటుందని పైకి ప్రకటించిన ప్రభుత్వం, తెరవెనుక మాత్రం టీఎస్ జెన్‌కోను పోటీలోకి తెచ్చేలా కుట్రపూరిత ప్రయత్నాలు చేస్తోందని కవిత మండిపడ్డారు. బొగ్గు తవ్వకాల్లో శతాబ్దాల అనుభవం, ప్రావీణ్యం ఉన్న సింగరేణి సంస్థకు పోటీగా.. ఎలాంటి అనుభవం లేని టీఎస్ జెన్‌కోను రేసులోకి దింపడం వెనుక ఉన్న మర్మమేమిటో రేవంత్ రెడ్డి స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. జెన్‌కో ద్వారా బొగ్గు బ్లాకులను దక్కించుకుని, ఆ తర్వాత అనుభవం లేదనే నెపంతో వాటిని ప్రైవేటు సంస్థలకు అప్పగించేందుకు ఈ ముసుగు డ్రామా ఆడుతున్నారని ఆమె ధ్వజమెత్తారు. సింగరేణి భవిష్యత్తు, అభివృద్ధిపై కిషన్ రెడ్డికి నిజంగానే చిత్తశుద్ధి ఉంటే, వేలం ప్రక్రియతో సంబంధం లేకుండా నేరుగా కేటాయింపులు జరపాలని డిమాండ్ చేశారు. వెంటనే ఈ వేలం పోటీ నుంచి టీఎస్ జెన్‌కోను రాష్ట్ర ప్రభుత్వం తప్పించాలని డిమాండ్ చేశారు.

ఇరాక్‌పై అమెరికా, సౌదీ సంయుక్త దాడులు

మొదటిపేజీ తరువాయి – చెందిన స్థావరాలపై మంగళవారం వైమానిక దాడులు జరిపినట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ (సెంట్‌కామ్) ఒక ప్రకటనలో తెలిపింది. గత 72 గంటల్లో ఇరాన్‌కు చెందిన ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) ఆదేశాలతో 30కి పైగా డ్రోన్ దాడులు జరిగాయని, వాటికి బదులుగానే ఈ ఆపరేషన్ చేపట్టామని సెంట్‌కామ్ పేర్కొంది. అమెరికా, సౌదీ యుద్ధ విమానాలు ఈ దాడుల్లో పాల్గొన్నాయని, ఇరాన్ అనుకూల గ్రూపులు ఆయుధాలను నిల్వ ఉంచే ప్రదేశాలు, లాజిస్టిక్స్ కేంద్రాలను లక్ష్యంగా చేసుకున్నామని వివరించింది. అయితే, ఈ దాడుల్లో జరిగిన నష్టం లేదా ప్రాణనష్టం వివరాలను సెంట్‌కామ్ వెల్లడించలేదు. ఇదే సమయంలో, పశ్చిమాసియాలోని అమెరికా బలగాలపై ఇరాన్ బాలిస్టిక్ క్షిపణులతో దాడికి యత్నించిందని సెంట్‌కామ్ వెల్లడించింది. ఇరాన్ నుంచి ప్రయోగించిన అన్ని క్షిపణులను తమ రక్షణ వ్యవస్థలు విజయవంతంగా అడ్డుకున్నాయని, తమ బలగాలు అత్యంత అప్రమత్తంగా ఉన్నాయని స్పష్టం చేసింది. 2026 ఫిబ్రవరి నుంచి ఏప్రిల్ మధ్య కాలంలో ఇరాన్ అనుకూల గ్రూపులు అమెరికా పౌరులు, ఆస్తులపై 600కు పైగా దాడులకు ప్రయత్నించాయని సెంట్‌కామ్ గుర్తుచేసింది. "ఐఆర్‌జీసీ, దాని ఉగ్రవాద ప్రాక్సీ గ్రూపులు ఈ దాడులను వెంటనే నిలిపివేయాలి, లేదంటే అమెరికా సైన్యం నుంచి మరిన్ని ప్రతిస్పందనలు ఎదుర్కోవాల్సి ఉంటుంది" అని హెచ్చరించింది. మరోవైపు, మధ్యప్రాచ్యంలో 20కి పైగా అమెరికా యుద్ధనౌకలు సైనిక కార్యకలాపాల్లో నిమగ్నమై ఉన్నాయని సెంట్‌కామ్ తెలిపింది. ఇరాన్‌పై 'స్టీల్ వాల్ దిగ్బంధం'ను కఠినంగా అమలు చేస్తున్నట్లు, ఇందులో భాగంగా జులై 28 నాటికి 18 వాణిజ్య నౌకలను దారి మళ్లించినట్లు పేర్కొంది.

రష్యన్ చౌక ఆయిల్‌పై టారిఫ్‌లు?

మొదటిపేజీ తరువాయి – మారితే, రష్యా నుంచి చౌకగా ముడి చమురును భారీగా కొనుగోలు చేస్తున్న భారత్ వంటి దేశాలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని ప్రముఖ వార్తా సంస్థ రాయిటర్స్ వెల్లడించింది. ఈ బిల్లు ప్రకారం, రష్యా నుంచి పెద్దమొత్తంలో చమురు, గ్యాస్ కొనుగోలు చేసే దేశాలపై 100 శాతం వరకు సుంకాలు విధించే అధికారం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు లభిస్తుంది. ఉక్రెయిన్‌తో యుద్ధం కొనసాగిస్తున్న రష్యాకు ప్రధాన ఆదాయ వనరైన ఇంధన విక్రయాలను అడ్డుకోవడమే దీని ముఖ్య ఉద్దేశం. ఈ జాబితాలో భారత్, చైనా, జపాన్‌తో పాటు కొన్ని ఐరోపా దేశాలు కూడా ఉన్నాయి. ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి భారత్.. రష్యా నుంచి రాయితీ ధరలకు అత్యధికంగా చమురు కొనుగోలు చేస్తున్న దేశాల్లో ఒకటిగా నిలిచింది. ఈ బిల్లుకు 'లిండ్సే ఓ.గ్రాహమ్ సాంక్షనింగ్ రష్యా అండ్ ఇరాన్ యాక్ట్ ఆఫ్ 2026' అని పేరు పెట్టారు. ఇది కేవలం రష్యానే కాకుండా, ఇరాన్‌ను కూడా లక్ష్యంగా చేసుకుంది. అమెరికా కాంగ్రెస్‌లో ఉక్రెయిన్‌కు గట్టి మద్దతుదారుగా నిలిచిన దివంగత సెనేటర్ లిండ్సే గ్రాహం అంత్యక్రియలు జరుగుతున్న రోజే ఈ ఓటింగ్ జరగడం గమనార్హం. ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ వాషింగ్టన్‌లో పర్యటిస్తున్నారు. అయితే, ఈ బిల్లు చట్టంగా మారడానికి ఇంకా చాలా సమయం పట్టే అవకాశం ఉంది. ప్రస్తుతం సెనేట్‌లో జరుగుతున్నది కేవలం ఒక ప్రక్రియపరమైన ఓటింగ్ మాత్రమే. ఇది సెనేట్‌తో పాటు ప్రతినిధుల సభలోనూ ఆమోదం పొందిన తర్వాతే అధ్యక్షుడు ట్రంప్ వద్దకు వెళ్తుంది. ఒకవేళ చట్టంగా మారినా, టారిఫ్‌ల విధింపు వెంటనే జరగదు. వాటిని ఎప్పుడు, ఎవరిపై విధించాలనే విచక్షణాధికారం అధ్యక్షుడికే ఉంటుంది. ఈ బిల్లుకు ఇరాన్‌పై ఆంక్షలను జోడించడంతో అధ్యక్షుడు ట్రంప్ మద్దతు తెలిపారు. కానీ, కొందరు డెమోక్రటిక్ చట్టసభ్యులు దీనిపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారని రాయిటర్స్ పేర్కొంది. ఈ బిల్లు అధ్యక్షుడికి అపరిమిత టారిఫ్ అధికారాలను కట్టబెడుతుందని, ఇది మిత్రదేశాలను సైతం ప్రభావితం చేయవచ్చని, అమెరికా వినియోగదారులపై భారం పడుతుందని వారు వాదిస్తున్నారు. ప్రస్తుతానికి ఈ బిల్లు ప్రాథమిక దశలోనే ఉంది. దీని భవిష్యత్తు ప్రభావం కాంగ్రెస్ ఆమోదం, అమెరికా ప్రభుత్వ నిర్ణయాలపై ఆధారపడి ఉంటుంది.

'పీఓకే నిరసనకారులు కూడా భారత్‌లాంటి శత్రువులే'



మొదటిపేజీ తరువాయి – శత్రువులుగా చూస్తానంటూ నోరు పారేసుకున్నారు. పాకిస్థాన్ భద్రతా బలగాల కాల్పుల్లో గత రెండు రోజుల్లో పీఓకేలో కనీసం 32 మంది కశ్మీరీ నిరసనకారులు ప్రాణాలు కోల్పోయినట్లు వార్తలు వస్తున్న తరుణంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన ఓ వీడియోలో ఖవాజా ఆసిఫ్ మాట్లాడుతూ "అక్కడ నిరసన చేస్తున్న వారిని కూడా భారత్‌ను చూసినట్టే చూస్తాను. వాళ్లూ మా శత్రువులే" అని అన్నారు. ఈ వ్యాఖ్యలపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పీఓకేలో శాంతియుతంగా నిరసనలు చేస్తున్న ప్రజలను శత్రువులుగా చిత్రీకరించడం పరిస్థితిని మరింత ఉద్రిక్తం చేస్తోందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. జూన్ 5 నుంచి పీఓకేలో హింసాత్మక ఘటనలు కొనసాగుతున్నాయి. అప్పటి నుంచి ఇప్పటివరకు 90 మందికిపైగా ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. మీర్‌పూర్ నగరంలో భద్రతా బలగాలు ప్రజలపై నేరుగా కాల్పులు జరుపుతున్న దృశ్యాలు, మృతదేహాలను వాహనాల్లో తరలిస్తున్న వీడియోలు సోషల్ మీడియాలో విస్తృతంగా చక్కర్లు కొడుతున్నాయి.

కాళేశ్వరం నుంచి నీటి చుక్క వాడకుండా అత్యధిక ధాన్యం పండించిన తెలంగాణ

మొదటిపేజీ తరువాయి – భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. న్యూఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన బుధవారం మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టిన వారం రోజుల్లోనే లీక్ అయిందన్నారు. ఈ విషయం బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కి కూడా తెలుసునని పేర్కొన్నారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమణారెడ్డి సహా అధికారులపై చర్యలు తీసుకోవాలని చెప్పినా పట్టించుకోలేదని అన్నారు. సుమారు మూడేళ్లుగా నిరుపయోగంగా ఉన్న ప్రాజెక్టుకు రూ.16 వేల కోట్ల వడ్డీ రూపంలో కడుతున్నామని వివరించారు. కాళేశ్వరంపై బీఆర్ఎస్ పార్టీ పిచ్చి రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు. కానీ ఆ ప్రాజెక్ట్‌తో తాము అలాంటి రాజకీయాలు చేయడం లేదన్నారు. బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ బాధ్యత లేకుండా మాట్లాడడం దురదృష్టకరమని అన్నారు. ఇసుకలో కాళేశ్వరం ఫౌండేషన్ వేశారని గుర్తు చేశారు. ఐఐటీ బాంబే ఆఫ్రి కంపెనీతో సాయిల్ టెస్ట్ చేయించామని పేర్కొన్నారు. బ్యారేజీలు ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్నాయని.. అంటే అది ఓపెన్ చేస్తే ప్రజలకు ఏమైనా అయితే ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ కక్కుర్తి, అసమర్థత వలన కాళేశ్వరం కూలిపోయిందని విమర్శించారు. అయితే కాళేశ్వరం విషయంలో తమకు రాజకీయ దురుద్దేశం లేదని స్పష్టం చేశారు. కాళేశ్వరం విషయంలో బిఆర్ఎస్ పార్టీ బూటకపు ప్రచారం చేస్తుందని ఆరోపించారు. మేడిగడ్డ బ్యారేజ్ నుంచి కన్నెపల్లి పంపు హౌస్‌కు18 కిలోమీటర్ల దూరం ఉందన్నారు. అన్నారం బ్యారేజ్‌కి రంధ్రాలు ఉన్నాయని జఘొా రిపోర్ట్ ఇచ్చిందని గుర్తు చేశారు. చీణూూ మొదట ప్రిలిమినరీ రిపోర్ట్ నవంబర్ 23 ఇచ్చిందని అన్నారు. కమీషన్ల కోసం ఫౌండేషన్ చూసుకోకుండా కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించారని మండిపడ్డారు. బీఆర్ఎస్‌కు రూ. 1400 కోట్లు కాళేశ్వరం కాంట్రాక్టర్లు చెక్ రూపంలో ఇచ్చారని కల్వకుంట కవిత చెప్పారని..అది వాస్తవమని పేర్కొన్నారు. తనకు తెలిసి తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క ప్రాజెక్టు కూడా మేఘా సంస్థకు ఇవ్వలేదన్నారు. ఎన్డీఎస్ఏ ఇచ్చిన రిపోర్ట్ ఆధారంగా సీబీఐకి లేఖ రాశామని చెప్పారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి 24 గంటల్లో సీబీఐ విచారణ జరిపిస్తామని ప్రకటించారని గుర్తు చేశారు. ధాన్యం కుంభకోణం చేసిన వారిని అరెస్ట్ చేస్తామన్నారు. ూాదీజ టన్నులు తమ హయంలో పూర్తి చేసి ఎన్నికలకు వెళ్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు.

కాంగ్రెస్ పార్టీలోకి జగన్ చేరుతారంటూ ప్రచారం జరుగుతున్న వేళ

మొదటిపేజీ తరువాయి – రేపుతున్నాయి. జగన్, మమతా బెనర్జీ, శరద్ పవార్ వంటి కాంగ్రెస్ పార్టీ మాజీ నేతలు తిరిగి సొంత గూటికి రావాలని ఆయన పిలుపునిచ్చారు. వారంతా పార్టీలోకి వస్తే అందరికంటే తానే ఎక్కువ సంతోషిస్తానని అన్నారు. కొచ్చిలో జరిగిన ఇండియా టుడే కాన్‌క్లేవ్ సౌత్ 2026లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర రెడ్డితో కలిసి పనిచేసిన విషయాన్ని గుర్తు చేసుకున్న భట్టి... జగన్‌తో నేరుగా పనిచేయకపోయినా, పాత నేతలంతా తిరిగి వస్తే దేశాన్ని, పార్టీ సిద్ధాంతాలను బలోపేతం చేసినవారవుతారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో తనకు ఎలాంటి విభేదాలు లేవని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. నేతలను కులం కోణంలో చూడకూడదని, తామిద్దరం ఐక్యంగా, సమష్టి నిర్ణయాలతో ప్రభుత్వాన్ని నడుపుతున్నామని వివరించారు. ఇదే సమయంలో కేంద్ర ప్రభుత్వంపై భట్టి తీవ్ర విమర్శలు చేశారు. తాము చెల్లించే ప్రతి రూపాయి పన్నుకు బదులుగా తెలంగాణకు కేవలం 43 పైసలు మాత్రమే తిరిగి వస్తున్నాయని ఆరోపించారు. దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం వివక్ష చూపుతోందని, సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీస్తోందని మండిపడ్డారు. ఇదే సమయంలో, ఓటర్ల జాబితా సవరణలో అక్రమాలు జరుగుతున్నాయని, ఇది బీజేపీకి లబ్ధి చేకూర్చేలా ఉందని ఆరోపిస్తూ... చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న గ్యారెంటీ పథకాలను ఆయన సమర్థించుకున్నారు. ఇవి ఉచితాలు కావని, పేదలకు ఆత్మగౌరవాన్ని ఇచ్చి, వారి కొనుగోలు శక్తిని పెంచడం ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే చర్యలని స్పష్టం చేశారు.

పేరు మార్చినంత మాత్రాన సిద్ధాంతం, నాయకత్వం మారదు

మొదటిపేజీ తరువాయి – వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. "నా పేరు షారుఖ్ ఖాన్ అని పెట్టుకుంటే నేను షారుఖ్ ఖాన్ అయిపోతానా?" అని ఆయన ప్రశ్నించారు. ఇండియా టుడే కాన్‌క్లేవ్‌లో మాట్లాడిన ఆయన, పార్టీ పేరు మార్పుపై వివరణ ఇచ్చారు. తెలుగు సినిమాలు పాన్-ఇండియా స్థాయిలో విజయం సాధిస్తున్నప్పుడు, తెలుగు గడ్డపై పుట్టిన రాజకీయ పార్టీ కూడా జాతీయ స్థాయిలో ఎందుకు విస్తరించకూడదని కేటీఆర్ అన్నారు. తెలంగాణలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను దేశంలోని ఇతర ప్రాంతాలకు విస్తరించాలనే ఉద్దేశంతోనే పార్టీ పేరు మార్చామని తెలిపారు. రెండేళ్లలో కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని, కాంగ్రెస్ పాలనపై ప్రజలు పూర్తిగా విసిగిపోయారని ఆయన జోస్యం చెప్పారు. తదుపరి సీఎం కేసీఆరేనని, తాను కాదని ప్రజలు కోరుకుంటున్నారని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ, కాంగ్రెస్‌లపై కేటీఆర్ విమర్శలు గుప్పించారు. మత ప్రాతిపదికన దేశాన్ని విభజించేందుకు బీజేపీ కుట్ర చేస్తోందని ఆరోపించారు. ప్రజలు పూజించే రాముడు, శివుడి మధ్య తేడాలు సృష్టించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఉద్యోగాల కల్పన, ఎన్నికల హామీల అమలు వంటి ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించడమే ఈ రెండు జాతీయ పార్టీల విధానమని విమర్శించారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఎన్నికల సంఘం విశ్వసనీయతపై తీవ్రమైన సందేహాలు తలెత్తుతున్నాయని కేటీఆర్ అన్నారు. ఈసీ పనితీరుపై ఇటీవల ఓ జాతీయ మీడియా చేసిన పరిశోధనలో వెల్లడైన అంశాలు నిజమేనని చాలామంది నమ్ముతున్నారని, దీనిపై సుప్రీంకోర్టు సుమోటోగా విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై తీవ్ర ప్రజా వ్యతిరేకత ఉందని, అయితే ప్రధాన ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ యువతతో కలిసి నడవడంలో విఫలమయ్యారని విమర్శించారు.

రాజస్థాన్‌తో ఒప్పందం రద్దు చేయండి

మొదటిపేజీ తరువాయి – మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే టి. హరీశ్ రావు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. సింగరేణి నుంచి రాజస్థాన్‌కు విద్యుత్ సరఫరా చేసేందుకు కుదుర్చుకున్న ఒప్పందాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి విద్యుత్ రంగ నిర్వహణలో విఫలమైందని తీవ్రంగా విమర్శించారు. మంచిర్యాల జిల్లా జైపూర్‌లోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ విస్తరణలో భాగంగా ఉత్పత్తి అయ్యే 800 మెగావాట్ల విద్యుత్‌ను రాజస్థాన్‌కు చెందిన సంస్థకు కేటాయించడంపై హరీశ్ రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్లాంట్‌కు అవసరమైన బొగ్గు సింగరేణి గనుల నుంచి, నీరు గోదావరి నది నుంచి సేకరిస్తున్నారని, అలాగే భూమి కూడా తెలంగాణదేనని వ్యాఖ్యానించారు. రాష్ట్ర వనరులతో ఉత్పత్తి అవుతున్న విద్యుత్‌ను మన అవసరాలకు వినియోగించకుండా వేరే రాష్ట్రానికి కేటాయించడంపై నిలదీశారు. తెలంగాణలో విద్యుత్ కోతలతో రైతుల పంటలు ఎండిపోతుంటే, రాష్ట్రంలో తక్కువ ఖర్చుతో ఉత్పత్తి అవుతున్న విద్యుత్‌ను ఇతర రాష్ట్రాలకు ఇవ్వడానికి సిద్ధపడటం దారుణమని హరీశ్ రావు అన్నారు. 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు రైతులకు కనీసం 7-8 గంటలు కూడా ఇవ్వలేని పరిస్థితి నెలకొందని ఆరోపించారు. తెలంగాణ రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, ఈ



ఒప్పందాన్ని తక్షణమే రద్దు చేయాలని తన లేఖలో స్పష్టం చేశారు.

'గజ్వేల్ గడీ' తర్వాత ఇప్పుడు 'సిరిసిల్ల గడీ'ని కూలుస్తాం



మొదటిపేజీ తరువాయి – బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఉద్దేశించి ఘాటు వ్యాఖ్యలు చేశారు. గతంలో గజ్వేల్ గడీని కూల్చుతామని చెప్పి చేసి చూపించామని, ఇప్పుడు సిరిసిల్ల గడీని కూడా నేలమట్టం చేద్దామని సిరిసిల్ల ప్రజలకు పిలుపునిచ్చారు. కేటీఆర్‌పై వ్యక్తిగత వ్యాఖ్యలు చేస్తూ.. 'పిల్లకాకికి ఏం తెలుసు ఉండేలు దెబ్బ' అంటూ రేవంత్ రెడ్డి మండిపడ్డారు. తన విలువ ఏంటో ఫామ్‌హౌస్‌లో పడుకున్న వారి అయ్యను అడిగితే తెలుస్తుందని అన్నారు. గత రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో సిరిసిల్ల అభివృద్ధికి రూ.1,500 కోట్లు కేటాయించామని సీఎం తెలిపారు. సిరిసిల్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేసే నాయకుడిని భవిష్యత్తులో మంత్రిని చేస్తామని ప్రకటించారు. కాంగ్రెస్‌లో సామాజిక న్యాయానికి ప్రాధాన్యం ఇస్తున్నామని చెబుతూ.. తాను సీఎం అయిన తర్వాత సీతక్క వంటి సామాన్యులకు మంత్రి పదవులు దక్కాయని పేర్కొన్నారు.

బతుకమ్మ చీరల్లోనూ కమీషన్లే

బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని సీఎం విమర్శించారు. టీవీలు, పేపర్లు, స్టార్ హోటళ్లు, ఫామ్‌హౌస్‌లు మాత్రమే సంపాదించుకున్నారని ఆరోపించారు. కరీంనగర్ కలెక్టరేట్‌ను ఇప్పటివరకు ఎందుకు పూర్తి చేయలేదని కేటీఆర్‌ను ప్రశ్నించారు. టెండర్లు దక్కించుకుని కమీషన్లు తీసుకున్నారని, చివరకు బతుకమ్మ చీరల తయారీలోనూ కమీషన్లు తీసుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 'పుట్టింటి సారె' పేరుతో ఆడబిడ్డలకు నాణ్యమైన చీరలు అందిస్తున్నామని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధిని సమపాళ్లలో కొనసాగిస్తున్నామని చెప్పారు.

దళితులపై చిన్నచూపా?

అసెంబ్లీలో స్పీకర్‌ను దూషించి అవమానించిన ఘనత బీఆర్ఎస్ నాయకులదేనని రేవంత్ రెడ్డి విమర్శించారు. ఎర్రవల్లిలో దళితులు డప్పు కొడితే ఆ ప్రాంతాన్ని పసుపు నీళ్లతో కడిగి అణగదొక్కారని ఆరోపించారు. దళితులంటే బీఆర్ఎస్‌కు అంత చిన్నచూపా అని ప్రశ్నించారు. ఎర్రవల్లి భూముల ఆక్రమణలతో పాటు కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, సంతోష్‌రావుల అక్రమాస్తులపై లెక్కలు తేలుస్తున్నామని సీఎం అన్నారు. 'ఎట్ హోమ్', 'దక్కన్ స్టార్ హోటల్స్' పేరుతో ఉన్న ఆస్తులు వారి పేర్లకు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. అసెంబ్లీలో సమయం లేక కొన్ని విషయాలు చెప్పలేకపోయామని, త్వరలో 'పార్ట్–2'లో అన్ని వివరాలు బయటపెడతామని ప్రకటించారు.

గ్రామాల్లో పేదరిక నిర్మూలనే ప్రధాన లక్ష్యం

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారు

రూ .లక్ష కోట్లతో 'గ్లోబల్ హార్టికల్చర్ హబ్ - రాయలసీమ రైజింగ్' సమగ్ర ప్రణాళిక

రాయలసీమను ప్రపంచస్థాయి ఉద్యాన హబ్‌గా అభివృద్ధి చేస్తాం

దువ్వలపాడులో 'ప్రజా సేవలో 2.0' ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

కడు పేదరిక నిర్మూలన, స్థిరమైన జీవనోపాధి కల్పనే లక్ష్యం

మార్గదర్శి -- బంగారు కుటుంబం' ద్వారా పేద కుటుంబాలకు చేయూత

రూ.101.80 లక్షలతో సీసీ రోడ్లు, రక్షిత మంచినీటి పథకాలకు

ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు







కోటబొమ్మాళి 01అక్టోబర్ 2026 (విజన్ పక్షం) గ్రామాల్లో పేదరికాన్ని నిర్మూలించాలన్నదే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అవిశ్రాంత కృషి చేస్తున్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. కోటబొమ్మాళి మండలం దువ్వలపాడు గ్రామంలో గురువారం నిర్వహించిన ప్రజా సేవలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పాల్గొని ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. కోటబొమ్మాళి మండలం గంగువాడ లో అంచనా వ్యయం రూ.47 లక్షలతో నిర్మించిన 5 అంతర్గత సిమెంట్ రోడ్లు ప్రారంభించారు, దువ్వలపాడులో రూ.38.80 లక్షలతో రక్షిత మంచినీటి పథకం శంకుస్థాపన చేశారు, ,దువ్వలపాడు గ్రామంలో రూ.16 లక్షలతో అంతర్గత సిమెంట్ రోడ్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం సంక్షేమ పథకాలు, పింఛన్లు అందించడమే కాకుండా ప్రతి ఒక్కరికీ సుస్థిరమైన జీవనోపాధి కల్పించి, కడు పేదరికాన్ని నిర్మూలించడంతో పాటు ఆర్థిక అసమానతలు లేని సమాజాన్ని నిర్మించడమే 'ప్రజా సేవలో 2.0' కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.ప్రభుత్వంతో పాటు గ్రామాల్లో ఆర్థికంగా స్థిరపడిన వారు, వివిధ రంగాల్లో అభివృద్ధి చెందిన వ్యక్తులు కూడా ప్రజా సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సమాజంలో ఆర్థికంగా బలంగా ఉన్న వారు 'మార్గదర్శులు'గా ముందుకు వచ్చి కడు పేదరికంలో ఉన్న కుటుంబాలను 'బంగారు కుటుంబాలు'గా దత్తత తీసుకుని వారికి అండగా నిలవాలని కోరారు.

మార్గదర్శి -- బంగారు కుటుంబం' ద్వారా చేయూత

బంగారు కుటుంబాలను ఆర్థికంగా స్వయం సమృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు అవసరమైన సహకారం అందించాలని మంత్రి సూచించారు. పాడి పశువుల పంపిణీ, ఉపాధి కోసం అవసరమైన కుట్టు మిషన్ల ఏర్పాటు, చిన్న వ్యాపారాలకు ఆర్థిక సాయం, పిల్లల చదువుకు మద్దతు వంటి వివిధ రూపాల్లో చేయూత అందించవచ్చని తెలిపారు.దువ్వలపాడు గ్రామంలో ఐదు పేద కుటుంబాలను 'బంగారు కుటుంబాలు'గా ఎంపిక చేసి, వారికి స్థానిక మార్గదర్శుల ద్వారా చేయూత అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు.

అవ్వాతాతల పింఛను రూ.4,000కు పెంపు

ఇచ్చిన మాట ప్రకారం అవ్వాతాతల పింఛనును రూ.4,000కు పెంచామని అచ్చెన్నాయుడు తెలిపారు. వికలాంగులకు గతంలో ఉన్న రూ.6,000 పింఛనును రూ.15,000 వరకు పెంచి వారికి కొండంత అండగా ప్రభుత్వం నిలిచిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా వచ్చిన 17 లక్షల పింఛను దరఖాస్తులను పరిశీలించి, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ రాజకీయాలకు అతీతంగా పింఛన్లు అందిస్తామని చెప్పారు.

85 వేల మందికి భూమి హక్కుల పట్టాలు

విజయవాడ, విశాఖపట్నం నగరాల్లో దశాబ్దాలుగా నివసిస్తున్న సుమారు 85 వేల మందికి రూ.40 వేల కోట్ల విలువైన భూములపై హక్కుల పట్టాలు అందించినట్లు మంత్రి తెలిపారు. దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న ప్రజలకు భూమిపై హక్కు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని వివరించారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దే ప్రణాళిక రాయలసీమ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేసేందుకు భారీ ప్రాజెక్టును చేపడుతున్నామని మంత్రి తెలిపారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సమక్షంలో సుమారు రూ.లక్ష కోట్లతో ఈ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టేందుకు చర్యలు చేపడుతున్నట్లు వివరించారు

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్‌తో రాష్ట్రాభివృద్ధి

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు రాష్ట్ర అభివృద్ధిపై ఉన్న విజన్, రాష్ట్రం పట్ల ఉన్న అంకితభావం గొప్పవని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. 76 ఏళ్ల వయస్సులోనూ నిరంతరం శ్రమిస్తూ రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేస్తున్నారని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన ప్రాజెక్టులు, నిధులు తీసుకురావడానికి ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కేంద్ర ప్రభుత్వం సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు.

పల్లె పండుగ 3.0'తో గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి

ప్రకాశం జిల్లాలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలిసి సుమారు రూ.12,000 కోట్లతో 'పల్లె పండుగ 3.0' కింద గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసినట్లు మంత్రి తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, తాగునీరు, ఇతర మౌలిక వసతులను మెరుగుపరచడానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు.

ఐఐటీ ఇన్నోవేటర్ల సేవలు రాష్ట్రానికి వినియోగం

దేశంలోని ప్రముఖ ఐఐటీలకు చెందిన సుమారు 500 మంది ఇన్నోవేటర్లను విజయవాడకు రప్పించి, వారి ఆలోచనలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని రాష్ట్ర అభివృద్ధికి వినియోగించుకునేలా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. మూడు లక్షల ఇళ్లకు మంజూరు పత్రాలు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి చౌహాన్ రాష్ట్రానికి వచ్చి సుమారు మూడు లక్షల ఇళ్ల మంజూరు పత్రాలను అందజేయడంతో పాటు ఇళ్ల నిర్మాణాలకు భూమిపూజ కార్యక్రమంలో పాల్గొంటారని మంత్రి తెలిపారు.

ప్రతి ఇంటికీ తాగునీరు అందించే లక్ష్యం

కడపలో రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీరు అందించే జల్ జీవన్ మిషన్ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కలిసి శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ.40 వేల కోట్ల వ్యయంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వివరించారు. ప్రాజెక్టులకు అవసరమైన నిధుల కోసం ఢిల్లీ వెళ్లి కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నామని మంత్రి తెలిపారు. ప్రభుత్వం సాగునీటి రంగానికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తుందన్నారు. 2014--19 మధ్య చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సుమారు రూ.64 వేల కోట్లు సాగునీటి రంగంలో ఖర్చు చేశామని వెల్లడించారు.

వెలిగొండ ప్రాజెక్టు పూర్తి

1995లో చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేసిన వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి శ్రీశైలం నీటిని ఆయా ప్రాంతాలకు అందించే స్థాయికి తీసుకువచ్చామని మంత్రి తెలిపారు.

కేంద్ర సహకారంతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిలో మార్పు

రాష్ట్రం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న సమయంలో కేంద్ర ప్రభుత్వం అందించిన సహకారం వల్లే గత 24 నెలల్లో అనేక కార్యక్రమాలను చేపట్టగలిగామని మంత్రి తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారం లేకపోతే రాష్ట్రానికి అనేక పథకాలను అమలు చేసే అవకాశం ఉండేది కాదని పేర్కొన్నారు.

విద్యుత్ బిల్లులపై ప్రజలు బేరీజు వేసుకోవాలి

గత ప్రభుత్వంలో ట్రూ-అప్ ఛార్జీలు, వివిధ రకాల చార్జీల పేరుతో విద్యుత్ బిల్లులు పెరిగాయని మంత్రి పేర్కొన్నారు. ప్రజలు తమ పాత విద్యుత్ బిల్లులను, ప్రస్తుత విద్యుత్ బిల్లులతో పోల్చి చూడాలని సూచించారు. 2024 జూన్‌లో ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సమయంలో వచ్చిన విద్యుత్ బిల్లును, ప్రస్తుతం వస్తున్న బిల్లును పరిశీలిస్తే తేడా స్పష్టంగా తెలుస్తుందని అన్నారు. ఇప్పటివరకు 24 నెలల కాలంలో విద్యుత్ ఛార్జీలను పెంచలేదని, భవిష్యత్తులో విద్యుత్ ఛార్జీలను తగ్గించే అవకాశాలపై ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని తెలిపారు.



ప్రతి ఇల్లు ఒక పవర్ స్టేషన్‌గా మారాలి

భవిష్యత్తులో ప్రతి ఇల్లు విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా మారే విధంగా సౌర విద్యుత్ వినియోగాన్ని పెంచాల్సిన అవసరం ఉందని మంత్రి అన్నారు. గతంలో విద్యుత్ ప్రధానంగా జలాశయాల్లో నీటి ద్వారా లేదా థర్మల్ విద్యుత్ కేంద్రాల ద్వారా ఉత్పత్తి అయ్యేదని, ఇప్పుడు సాంకేతికత అభివృద్ధి చెందడంతో ప్రతి ఇంటిపై సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేసి విద్యుత్ ఉత్పత్తి చేసుకునే అవకాశం ఉందని వివరించారు.

ఎస్సీ కుటుంబాలకు ఉచితంగా సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు

దుప్పిలపాడు గ్రామంలోని ఎస్సీ కుటుంబాలకు సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. గ్రామంలోని ఎస్సీ కుటుంబాల వివరాలను సేకరించి, ప్రతి కుటుంబం నుంచి అవసరమైన పత్రాలు, ఆధార్ కార్డు వివరాలను తీసుకుని సంబంధిత ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ అధికారులకు అందజేయాలని సూచించారు. అర్హత కలిగిన కుటుంబాలకు ఎలాంటి ఆర్థిక భారం లేకుండా ఇంటిపై సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నికల్ దినకర్ పుండ్కర్, ఆర్డీవో ఎం. కృష్ణ మూర్తి , సి పి.ఓ. పి.ఎస్.ఎస్.లక్ష్మీ ప్రసన్న, మాజీ పీఏసీఎస్ అధ్యక్షులు కింజరాపు హరిప్రసాద్, పి ఏ సి ఎస్ అధ్యక్షులు వెలమల విజయ లక్ష్మీ , పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారి సుధాకర్, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారి ఎస్. రామకృష్ణ తాసిల్దార్ ప్రసాద్, ఎంపీడీఓ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ శ్రమదానం "ఏక్ దిన్, ఏక్ ఘంటా, ఏక్ సాత్" కార్యక్రమాన్ని నిర్వహించిన 2 సిగ్నల్ బెటాలియన్, CRPF





హైదరాబాద్, 01 అక్టోబర్ 2026(విజన్ పక్షం): జాతీయ శ్రమదానం "ఏక్ దిన్, ఏక్ ఘంటా, ఏక్ సాత్" కార్యక్రమంలో భాగంగా 2 సిగ్నల్ బెటాలియన్, జక్రాఖీ ఆధ్వర్యంలో 01 అక్టోబర్ 2026న ఉదయం 0800 గంటల నుండి 0900 గంటల వరకు, కమాండెంట్ శ్రీ ధర్మేంద్ర కుమార్ సింగ్ పర్యవేక్షణలో ప్రత్యేక పరిశుభ్రత మరియు పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించబడింది. ఈ పరిశుభ్రత కార్యక్రమం కేంద్రీయ విద్యాలయం, బర్మాస్, జక్రాఖీ మరియు బర్మాస్ మార్కెట్ పరిసరాల్లో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో 2 సిగ్నల్ బెటాలియన్‌కు చెందిన అధికారులు మరియు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, +ఎవీజ సిబ్బంది, సఫాయి మిత్రులు, కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు బోధనేతర సిబ్బంది చురుకుగా పాల్గొని తమ సహకారాన్ని అందించారు. సుమారు 200 మంది అధికారులు, సిబ్బంది మరియు స్థానిక ప్రజలు శ్రమదానంలో పాల్గొని పరిసరాల పరిశుభ్రత, పారిశుద్ధ్యం మరియు ఆరోగ్యకరమైన వాతావరణం కోసం తమ వంతు కృషి చేశారు. కార్యక్రమంలో భాగంగా పరిశుభ్రత, పారిశుద్ధ్యం మరియు పౌర బాధ్యతలపై అవగాహన కార్యక్రమం కూడా నిర్వహించబడింది. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, వ్యర్థాలను బాధ్యతాయుతంగా నిర్వహించడం మరియు స్వచ్ఛతను దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవడం వంటి అంశాలపై పాల్గొన్న వారికి మరియు స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. కమాండెంట్ శ్రీ ధర్మేంద్ర కుమార్ సింగ్ మాట్లాడుతూ, పరిశుభ్రమైన మరియు ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, స్వచ్ఛతను కేవలం ఒకరోజు కార్యక్రమంగా కాకుండా నిత్య జీవితంలో ఒక బాధ్యతగా స్వీకరించాలని పిలుపునిచ్చారు. అన్ని సంబంధిత వర్గాల చురుకైన భాగస్వామ్యం మరియు సమన్వయంతో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ద్వారా స్వచ్ఛ భారత్ లక్ష్యాలు, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్యకరమైన వాతావరణం మరియు పౌర బాధ్యత పట్ల 2 సిగ్నల్ బెటాలియన్, జక్రాఖీ మరియు స్థానిక సమాజం యొక్క నిబద్ధతను పునరుద్ఘాటించారు.

వేం నరేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన బోయపల్లి రాఘవేందర్ రెడ్డి



బాలాపూర్ 01అక్టోబర్ 2026 (విజన్ పక్షం): రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి జిహెచ్ఎంసి బడంగ్‌పేట్ సర్కిల్ నాదర్‌గుల్ 57వ డివిజన్ నాదర్గుల్ లోని సమస్యలను వివరించిన ఏఐసీసీ విచార్ విభాగ్ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి. ప్రజలు ఎదుర్కొంటున్న అత్యవసర మౌలిక వసతుల సమస్యలు, ప్రధాన రహదారుల విస్తరణ అవసరం తదితర అభివృద్ధి అంశాలకు సంబంధించి అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధికి తగిన నిధులు మంజూరు అయ్యేలా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సహకరించాలని వేం నరేందర్ రెడ్డి ని కోరడం జరిగిందిని, ప్రజల అవసరాలను సంబంధిత ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి, నాదర్‌గుల్ డివిజన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని బోయపల్లి రాఘవేందర్ రెడ్డి తెలిపారు.

కాంగ్రెస్ సభకు కుత్బుల్లాపూర్ నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో తరలి వెళ్లిన కూన శ్రీశైలం గౌడ్





కుత్బుల్లాపూర్,అక్టోబర్30(విజన్ పక్షం దినపత్రిక): రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన భారీ బహిరంగ సభకు కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే,కరీంనగర్ పార్లమెంట్ కోఆర్డినేటర్ కూన శ్రీశైలం గౌడ్ హాజరయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభలో ప్రసంగించిన అనంతరం సుమారు రూ.350 కోట్ల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు,మాజీ ఎమ్మెల్యేలు,కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా నాయకులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

రెవెన్యూ ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వానికి ట్రెసా విజ్ఞప్తి

ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డిని కలిసిన ట్రెసా ప్రతినిధులు



హైదరాబాద్, అక్టోబర్ 01 (విజన్ పక్షం): రెవెన్యూ ఉద్యోగుల పెండింగ్ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని కోరుతూ ట్రెసా రాష్ట్ర అధ్యక్షులు కె. గౌతమ్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఎల్. రమన్ రెడ్డి తదితరులు ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రెవెన్యూ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పెండింగ్ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి త్వరితగతిన పరిష్కారం చూపాలని కోరారు.

పూర్వ అధ్యక్షులు వంగ రవీందర్ రెడ్డికి ఘన సన్మానం

పదవీ విరమణ పొందిన ట్రెసా పూర్వ అధ్యక్షులు వంగ రవీందర్ రెడ్డి సేవలను అభినందిస్తూ ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ట్రెసా ఉపాధ్యక్షులు కె. నిరంజన్, కల్చరల్ సెక్రటరీ దేశ్యా, ఆర్గనైజింగ్ సెక్రటరీ బొమ్మ రాములు, సంయుక్త కార్యదర్శి గోవర్ధన్, వాణి రెడ్డి, కార్యవర్గ సభ్యులు బాల్ రెడ్డి, అశోక్, మేడ్చల్ జిల్లా కార్యదర్శి రామకృష్ణ రెడ్డి, రంగా రెడ్డి జిల్లా సభ్యులు రామకృష్ణతో పాటు పలువురు రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రగతి నగర్‌లో రూ.12 లక్షల సీఎంసీ నిధులతో సీసీ రోడ్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన





ప్రగతి నగర్,సెప్టెంబర్30(విజన్ పక్షం దినపత్రిక): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రగతి నగర్ లోని జయ ఆర్కేడ్ వద్ద నుండి వింధ్య ప్రైడ్ వరకూ సిటీ మునిసిపల్ కౌన్సిల్(సీఎంసీ)నిధులు రూ.12 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు అభివృద్ధి పనులకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తోందని ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులకు ప్రాధాన్యతనిస్తూ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.బొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ ప్రతినిధులు కార్యకర్తలు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు...

కాంగ్రెస్ పార్టీ -- దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం





బాలాపూర్, 01అక్టోబర్ 2026 (విజన్ పక్షం) కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యుల సమక్షంలో పార్టీ పదవులు, నామినేటెడ్ పదవులు మరియు రాబోయే ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే ఆశావహుల నుంచి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అల్మాస్‌గూడ, గుర్రంగూడ, నాదర్‌గుల్ ప్రాంతాలకు చెందిన పలువురు క్రియాశీలక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వివిధ పార్టీ పదవులు మరియు నామినేటెడ్ పదవులకు సంబంధించిన దరఖాస్తులను సమర్పించారు. ఈ కార్యక్రమాన్ని నాదర్‌గుల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో, ఏపీఆర్ఆర్ గార్డెన్ లో నిర్వహించడం జరిగింది.పార్టీ పదవులు, నామినేటెడ్ పదవులు మరియు రాబోయే ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే ఆశావహులు తమ దరఖాస్తులను పార్టీ అధిష్టానం మరియు నియోజకవర్గ ఇన్‌చార్జి నాయకత్వానికి సమర్పించారు. పార్టీ అవసరాలు, నాయకులు మరియు కార్యకర్తల సేవలు, వారి అనుభవం, పార్టీ పట్ల నిబద్ధత తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని పార్టీ అధిష్టానం తగిన నిర్ణయాలు తీసుకోనుంది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నవార్ మల్లారెడ్డి, పుట్టగల జగన్, పెతుల ఆనంద్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సుభాన్ యాదవ్, రవికాంత్ రెడ్డి, నవార్ ప్రభాకర్ రెడ్డి, ఓం భిక్షపతి రెడ్డి, శ్రీధర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, లక్ష్మీ నరసమ్మ, రామిడి కృష్ణారెడ్డి, రామిడి దిలీప్ రెడ్డి, పుట్టగల భాస్కర్, మధుసూదన్ రెడ్డి, పెరుమాళ్ల నవీన్ రెడ్డి, ముక్తా రేవంత్, యాదగిరి రెడ్డి, నాగార్జున, వంశీధర్, సంతోష్, అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.



సుధీర్ బాబు నమ్మాడు.. ఈగోల వల్లే ఆ సినిమా సరిగ్గా తీయలేకపోయా: హర్షవర్ధన్

నటుడు, దర్శకుడు హర్షవర్ధన్ తన మామా మశ్చీంద్ర మూవీ పరాజయానికి తన తప్పులే 80 శాతం కారణమని వెల్లడించారు. ఈగో క్లాషెస్, తప్పుడు వ్యక్తులతో ట్రావెల్, ప్రొడక్షన్ బాధ్యతలపై అవగాహన లేకపోవడం వంటివి ప్రధాన కారణాలుగా పేర్కొన్నారు. తన తొలి చిత్రం గుడ్ బ్యాడ్ అగ్లీ విడుదల కాలేదని, ఈ అనుభవాలు తనకు గుణపాఠాలని తెలిపారు. దర్శకుడు, నటుడు హర్షవర్ధన్ ఓ ఇంటర్వ్యూలో తన ఇటీవల విడుదలైన చిత్రం మామా మశ్చీంద్ర పరాజయం గురించి, అలాగే తనకు దర్శకుడిగా ఎదురైన సవాళ్లు, నేర్చుకున్న గుణపాఠాల గురించి వివరించారు. మామా మశ్చీంద్ర పరాజయానికి సుమారు 80 శాతం తన నిర్ణయాలే కారణమని ఆయన అంగీకరించారు. ఈగోలు, తప్పుడు వ్యక్తులతో ట్రావెల్, ప్రొడక్షన్ బాధ్యతలను సరిగ్గా అంచనా వేయలేకపోవడం వంటివి ప్రధాన కారణాలుగా పేర్కొన్నారు. మామా మశ్చీంద్రకు ముందు గుడ్ బ్యాడ్ అగ్లీ అనే చిత్రానికి తాను దర్శకత్వం వహించినట్లు హర్షవర్ధన్ తెలిపారు. యాంకర్ శ్రీముఖి లీడ్ రోల్‌లో నటించిన ఈ చిత్రం 2018లోనే పూర్తయినప్పటికీ, నిర్మాతల సమస్యల కారణంగా ఇంకా విడుదల కాలేదని చెప్పారు. ఇది తన మొదటి దర్శకత్వ ప్రయత్నం అని, ఈ సినిమా ద్వారా తన సామర్థ్యాన్ని నిరూపించుకోవాలని భావించినట్లు పేర్కొన్నారు. సుధీర్ బాబు మొదటి నుంచి తనపై నమ్మకంతో ఉన్నారని, దర్శకుడిగా తనకు అవకాశం ఇవ్వడానికి ఆయన ఎప్పుడూ సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కరోనా మహమ్మారి తర్వాత పరిస్థితులు మారినప్పుడు, సుధీర్ బాబు శ్రీదేవి సోడా సెంటర్ చిత్రంలో నటిస్తున్న సమయంలో, హర్షవర్ధన్‌తో కలిసి ఒక ఎంటర్‌టైనర్ చేయాలనే ఆలోచనకు వచ్చారని వివరించారు. సుధీర్ బాబుకు కథ నచ్చడంతో, పెద్ద బడ్జెట్ సినిమాకు అవసరమైన బాధ్యతలను సరిగ్గా అర్థం చేసుకోలేకపోవడం తన తప్పు అని హర్షవర్ధన్ అంగీకరించారు. "ఎవరితో ఎలా మాట్లాడాలి, ఎలా కన్విన్స్ చేయాలి, ఎంత ఎఫర్ట్ పెట్టాలి" అనే విషయాలపై తనకు అవగాహన లేకపోవడం వల్ల అనుకున్న విధంగా సినిమాను తీయలేకపోయానని పేర్కొన్నారు. సమస్యలు మొదట్లోనే తనకు తెలిసిపోయినా, ఓవర్‌కాన్ఫిడెన్స్‌తో ముందుకు వెళ్లడం, తప్పుడు వ్యక్తులతో ట్రావెల్, అజ్ఞానం వంటివి సినిమా పరాజయానికి దారితీశాయని ఆయన అన్నారు. పెద్ద నష్టం రాకముందే చిన్న నష్టంతో గుణపాఠాలు నేర్చుకోవడం మంచిదని, తన విషయంలో అదే జరిగిందని తెలిపారు. "రూ. 100 సంపాదించినప్పుడు దెబ్బ తగలడం మంచిదా? రూ. 10,000 కోట్లు సంపాదించినప్పుడు దెబ్బ తగలడం మంచిదా?" అనే ఉదాహరణతో చిన్న తప్పిదాల నుంచి నేర్చుకోవాల్సిన ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. తాను వేగంగా ఆలోచిస్తానని, తన వేగానికి అడ్డుపడితే అనుకున్నది పలచబడిపోతుందని, ఇది తన సమస్య అని హర్షవర్ధన్ పేర్కొన్నారు. నటుడిగా బిజీగా ఉన్నప్పటికీ, దర్శకుడిగా తన క్రాఫ్ట్‌ను నిరూపించుకోవాలనే తపనతోనే ఈ మార్గంలోకి వచ్చానని, ఈ అనుభవాలు తనకు మరింత పరిపక్వతను నేర్పాయని ముగించారు.

ఆ సినిమా నాకు చాలా స్పెషల్.. కానీ ఆ పాత్ర అస్సలు నచ్చలేదు.. హీరోయిన్ సంగీత..



దక్షిణాదిలో తమకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్న హీరోయిన్లలో సంగీత ఒకరు. తక్కువ సమయంలోనే నటిగా అలరించి మెప్పించింది. తెలుగు, తమిళం భాషలలో పలు చిత్రాల్లో నటించింది. ఇప్పుడు సహాయ నటిగా అలరిస్తుంది. సంగీత అంటే రక్కున గుర్తొచ్చే చిత్రం ఖడ్గం. ఈ సినిమాలో అమాయకమైన నటనతో కట్టిపడేసింది. టాలీవుడ్ హీరోయిన్ సంగీత గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. తెలుగు, తమిళంలో పలు సినిమాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. సంగీత ఖడ్గం సినిమా తన కెరీర్‌లో అత్యంత కీలకమైన, మరచిపోలేని అనుభవాలను అందించిన చిత్రంగా పేర్కొన్నారు. ఈ సినిమా తన జీవితానికి, కెరీర్‌కు ఒక మలుపు అని ఆమె అన్నారు. ఖడ్గంలో తనకు ఎన్నో మంచి అనుభవాలు ఉన్నాయని, ఇదొకటి అని చెప్పడం కష్టం కానీ, ఈ సినిమా తన కెరీర్‌నే మార్చివేసిందని వివరించారు. షూటింగ్ మొదటి రోజు జరిగిన ఒక సంఘటనను గుర్తు చేసుకుంటూ, అప్పటికి దర్శకుడు వంశీ తప్ప తనకు యూనిట్‌లో ఎవరూ తెలియదని సంగీత తెలిపారు. మేకప్ మ్యాన్ తన ముఖానికి పసుపు రంగు మేకప్‌ను, రోజ్ ఇక్కడ, జుట్టు నిటారుగా, జిడ్డుగా ఉండేలా చేశాడు అని, ఇది పూర్తిగా తప్పుగా ఉందని ఆమె అన్నారు. మేకప్ ఎప్పుడూ నటీనటులకు ప్లస్ అవ్వాలి కానీ, తనకు అది మైనస్ మైనస్ మైనస్ గా అనిపించిందని సంగీత పేర్కొన్నారు. మేకప్ పూర్తయ్యాక, అద్దంలో తనను తాను చూసుకోవడానికి కూడా సిగ్గుపడ్డానని, బయటకు వచ్చి షాట్ ఇవ్వడానికి భయపడి, వంశీని లోపలికి వచ్చి చూడమని కోరానని తెలిపారు. వంశీ వచ్చి, "అరే, బాగుందే. పర్‌ఫెక్ట్, ఫెంటాస్టిక్. అవుట్ ఆఫ్ ద వరల్డ్ యు ఆర్!" అని ప్రశంసించడంతో ఆమె ఆశ్చర్యపోయానని.. ఇది వంశీకి అలవాటైన మాటలని, ఆయన అద్భుతమైన ప్రశంసలతో వెంటనే షూటింగ్ ప్రారంభించమని చెప్పారని సంగీత గుర్తు చేసుకున్నారు. బయటకు వెళ్లిన తర్వాత యూనిట్ సభ్యులు "బాగుంది, బాగుంది" అని అన్నా, అక్కడి జనంలో కొందరు "వంశీకి పిచ్చి పట్టిందా? ఈ అమ్మాయిని వేశారేంటి? రవితేజ పక్కన ఈ అమ్మాయా?" అని గుసగుసలాడటం విన్నానని, ఆ మాటలు తన ఆత్మవిశ్వాసాన్ని పూర్తిగా దెబ్బతీశాయని ఆమె చెప్పారు. సినిమా విడుదలైన తర్వాత కూడా తాను థియేటర్‌లో చూడలేదని, చెన్నైలో ఒక ప్రివ్యూ థియేటర్‌లో చూశానని, అప్పుడు కూడా సినిమా ప్రభావం తనకు పూర్తిగా అర్థం కాలేదని తెలిపారు. అయితే, ఖడ్గం విడుదలైన తర్వాత ఇక్కడ వచ్చిన స్పందన చూసి, సినిమా ఎంతటి విజయం సాధించిందో, ఎంతటి ప్రభావం చూపిందో తెలిసిందని సంగీత వివరించారు. అందుకు దర్శకుడు వంశీకి ఎల్లప్పుడూ ధన్యవాదాలు చెబుతానని అన్నారు. ఖడ్గంలో "ఒక్క ఛాన్స్" డైలాగ్ గురించి అడిగినప్పుడు, అది ఏడుస్తూ చెప్పాల్సిన సందర్భం అని, మళ్లీ చెప్పాలంటే కష్టం కానీ, చెప్పడానికి ప్రయత్నిస్తానని ఆమె అన్నారు. నటిగా తన కెరీర్‌లో క్లాసికల్ డాన్స్‌తో కూడిన సినిమాలో నటించాలనే తన కల ఇంకా ఉందని, తాను ఇంకా నటిస్తున్నానని, జీవితం ఉందని పేర్కొన్నారు. ఈ అబ్బాయి చాలా మంచివాడు సినిమాలో ఒక చిన్న క్లాసికల్ డాన్సర్ పాత్ర చేసినా, అది డాన్స్ బేస్డ్ సినిమా కాదని సంగీత వివరించారు.

సినిమాలో ఆయన కూడా ఉన్నాడు.. కానీ ఎడిటింగ్‌లో తీసేశాం.. ఆడియన్స్‌కు షాక్ ఇచ్చిన అనిల్



మెగాస్టార్ చిరంజీవి, హిట్ మెషిన్ అనిల్ రావిపూడి ల ఆల్ టైం ఇండస్ట్రీ హిట్ 'మన శంకర వర ప్రసాద్ గారు'. విక్టరీ వెంకటేష్ కీలక పాత్రలో అలరించారు. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లపై సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మించిన ఈ చిత్రంలో నయనతార కథానాయిక నటించారు. శ్రీమతి అర్చన ఈ చిత్రాన్ని ప్రజెంట్ చేశారు. మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటించిన మన శంకర వరప్రసాద్ గారు సినిమా బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచిన విషయం తెలిసిందే. ఈ సంక్రాంతి కానుకగా విడుదలైన ఈ సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ సినిమాలో మెగాస్టార్ చిరంజీవితో పాటు విక్టరీ వెంకటేష్ కూడా నటించారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా థియేటర్స్ లో దుమ్మురేపింది. సుమారు రూ. 400కోట్ల వరకు గ్రాస్ వసూల్ చేసి నయా రికార్డ్ క్రియేట్ చేసింది. ఈ సినిమాలో మెగాస్టార్ వింటేజ్ లుక్ లో కనిపించి మెప్పించారు. మెగాస్టార్ వింటేజ్ లుక్స్ మాత్రమే కాదు ఆయన కామెడీ టైమింగ్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సినిమా బ్లాక్ బస్టర్ విజయం సాధించడంతో చిత్రయూనిట్ తో పాటు మెగా అభిమానులంతా ఆనందంలో తేలిపోతున్నారు. ఈ సినిమా బ్లాక్ బస్టర్ అవ్వడంతో దర్శకుడు అనిల్ రావిపూడి క్రేజ్ మరింత పెరిగిపోయింది. అనిల్ రావిపూడి మాట్లాడుతూ.. ఒక హీరో కోసం కథ రాసేటప్పుడు ఆయనపై పూర్తి ప్రేమ, అభిమానం ఉండాలని, అప్పుడే కథ సహజంగా, అద్భుతంగా వస్తుందని అన్నారు. చిరంజీవి లాంటి స్టార్ హీరో కోసం కథ రాసేటప్పుడు ఈ సూత్రాన్ని పాటించానని ఆయన పేర్కొన్నారు. మన శంకర వరప్రసాద్ సినిమాలో హీరో ఎంట్రీ గురించి మాట్లాడుతూ.. మొదట యాక్షన్ ఎపిసోడ్‌తో కథను ఓపెన్ చేయాలని అనుకోలేదని, బట్టలు ఆరేసుకునే వరప్రసాద్‌ను ఒక ఆంటీతో గొడవపడే సీన్‌తోనే పరిచయం చేయాలని ముందే అనుకున్నా.. నేషనల్ సెక్యూరిటీ అడ్వైజర్‌గా యాక్షన్ ఓపెనింగ్ అనేది కామన్, దాన్ని బ్రేక్ చేసి ఒక సాధారణ విడాకులు తీసుకున్న భర్త దైనందిన జీవితాన్ని చూపించడం ద్వారా ప్రేక్షకులకు ఆయన పాత్రను పరిచయం చేయాలనుకున్నా.. ఆ తర్వాత నుంచే చిరంజీవి గారి మాస్ యాంగిల్, హీరోయిజం ఎలివేట్ చేశామని అనిల్ తెలిపాడు. అంతేకాకుండా సినిమాలో ఎఐ గణేష్‌తో చిత్రీకరించిన ఒక ఓ ఎపిసోడ్‌ను సినిమా నుంచి తొలగించినట్లు అనిల్ రావిపూడి తెలిపారు . రాసినప్పుడు, తీసినప్పుడు బాగానే అనిపించినా, ఎడిటింగ్ లో చూసినప్పుడు అది అనవసరంగా అనిపించిందని, కథా ఫ్లో డిస్టర్బ్ చేస్తోందని అనిపించింది. ఈ 6-7 నిమిషాల నిడివి గల సన్నివేశాన్ని తొలగించడం వల్ల సినిమాకు మంచి వేగం వచ్చిందని, చిరంజీవి గారు ఒక్కే అన్నారని అనిల్ తెలిపాడు. అలాగే సినిమా షూటింగ్ అంతా సజావుగా సాగిందని.. ప్రతిరోజు ఓ పండగలా జరిగిందని అనిల్ తెలిపాడు.


రాధికకు ఆఫర్స్ రావడం లేదా.? లేక కావలనే బ్రేక్ తీసుకుంటుందా.?



నేహా శెట్టి.. ఈ ముద్దుగుమ్మ సినిమాల్లో కనిపించి చాలా రోజులు అయిపొయింది. మోడల్ గా కెరీర్ మొదలు పెట్టి ఆతర్వాత హీరోయిన్ గా మారింది. నేహా శెట్టి 2016లో కన్నడ సినిమా ముంగారు మలే 2తో సినీరంగంలోకి అడుగుపెట్టింది. ఆతర్వాత టాలీవుడ్ లోకి అడుగుపెట్టింది ఈ ముద్దుగుమ్మ. నేహా శెట్టి.. ఈ ముద్దుగుమ్మ సినిమాల్లో కనిపించి చాలా రోజులు అయిపొయింది. మోడల్ గా కెరీర్ మొదలు పెట్టి ఆతర్వాత హీరోయిన్ గా మారింది. నేహా శెట్టి 2016లో కన్నడ సినిమా ముంగారు మలే 2తో సినీరంగంలోకి అడుగుపెట్టింది. ఆతర్వాత టాలీవుడ్ లోకి అడుగుపెట్టింది ఈ ముద్దుగుమ్మ. నేహా శెట్టి.. ఈ ముద్దుగుమ్మ సినిమాల్లో కనిపించి చాలా రోజులు అయిపొయింది. మోడల్ గా కెరీర్ మొదలు పెట్టి ఆతర్వాత హీరోయిన్ గా మారింది. నేహా శెట్టి 2016లో కన్నడ సినిమా ముంగారు మలే 2తో సినీరంగంలోకి అడుగుపెట్టింది. ఆతర్వాత టాలీవుడ్ లోకి అడుగుపెట్టింది ఈ ముద్దుగుమ్మ. తెలుగులో మెహబూబా, గల్లీ రౌడీ, డీజే టిల్లు సినిమాలతో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. పూరీజగన్నాధ్ దర్శకత్వంలో వచ్చిన మెహబూబా సినిమాతో ఎంట్రీ ఇచ్చి మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఈ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయిన ఈ భామ అందానికి మంచి మార్కులు పడ్డాయి. మోడలింగ్ లోకి వచ్చిన నేహా, 2014లో మిస్ మంగళూరు అందాల పోటీతో గెలిచింది. మిస్ సౌత్ ఇండియా 2015 రన్నరప్‌గా నిలిచింది. తెలుగులో మెహబూబా, గల్లీ రౌడీ, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్, డిజే టిల్లు, బెదురులంక 2012, రూల్స్ రంజన్, టిల్లు స్క్వేర్, గ్యాంగ్స్ అఫ్ గోదావరి సినిమాల్లో నటించింది. మోడలింగ్ లోకి వచ్చిన నేహా, 2014లో మిస్ మంగళూరు అందాల పోటీతో గెలిచింది. మిస్ సౌత్ ఇండియా 2015 రన్నరప్‌గా నిలిచింది. తెలుగులో మెహబూబా, గల్లీ రౌడీ, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్, డిజే టిల్లు, బెదురులంక 2012, రూల్స్ రంజన్, టిల్లు స్క్వేర్, గ్యాంగ్స్ అఫ్ గోదావరి సినిమాల్లో నటించింది. టిల్లు స్క్వేర్‌లో చిన్న పాత్ర చేసింది. అలాగే పవన్ కళ్యాణ్ నటించిన ఓజీ సినిమాలో స్పెషల్ సాంగ్ చేసింది. కానీ ఆ సాంగ్ ను సినిమాలోనుంచి తీసేశారు. యూట్యూబ్ లో తర్వాత ఆ సాంగ్ ని విడుదల చేశారు. కానీ అంతగా గుర్తింపు రాలేదు. టిల్లు స్క్వేర్‌లో చిన్న పాత్ర చేసింది. అలాగే పవన్ కళ్యాణ్ నటించిన ఓజీ సినిమాలో స్పెషల్ సాంగ్ చేసింది. కానీ ఆ సాంగ్ ను సినిమాలోనుంచి తీసేశారు. యూట్యూబ్ లో తర్వాత ఆ సాంగ్ ని విడుదల చేశారు. కానీ అంతగా గుర్తింపు రాలేదు. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ హీరోయిన్ గా సినిమాలు చేయడం లేదు. దాంతో ఆమె అభిమానులు వెయిట్ చేస్తున్నారు. కావాలనే స్పీడ్ తగ్గించిందా.. లేక ఆమెకు ఆఫర్స్ రావడం లేదా.? అని అభిమానులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇక సోషల్ మీడియాలో ఈ ముద్దుగుమ్మ షేర్ చేసే ఫోటోలకు మంచి క్రేజ్ ఉంటుంది. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ హీరోయిన్ గా సినిమాలు చేయడం లేదు. దాంతో ఆమె అభిమానులు వెయిట్ చేస్తున్నారు. కావాలనే స్పీడ్ తగ్గించిందా.. లేక ఆమెకు ఆఫర్స్ రావడం లేదా.? అని అభిమానులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇక సోషల్ మీడియాలో ఈ ముద్దుగుమ్మ షేర్ చేసే ఫోటోలకు మంచి క్రేజ్ ఉంటుంది.

కేకపెట్టించిన కుర్ర భామ.. పూజిత పొన్నాడ ఫోటోలకు నెటిజన్స్ ఫిదా





కింగ్ నాగార్జున నటించిన ఊపిరి సినిమాతో పరిచయం అయ్యింది అందాల భామ పూజిత పొన్నాడ. కానీ ఆ సినిమా ద్వారా అంతగా గుర్తింపు రాలేదు. ఆతర్వాత అక్కినేని నాగచైతన్య ప్రేమమ్ సినిమాలో కాలేజ్ స్టూడెంట్ గా కనిపించింది. ఈ రెండు సినిమాల్లో తన క్యూట్ నెస్ తో ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ. కింగ్ నాగార్జున నటించిన ఊపిరి సినిమాతో పరిచయం అయ్యింది అందాల భామ పూజిత పొన్నాడ. కానీ ఆ సినిమా ద్వారా అంతగా గుర్తింపు రాలేదు. ఆతర్వాత అక్కినేని నాగచైతన్య ప్రేమమ్ సినిమాలో కాలేజ్ స్టూడెంట్ గా కనిపించింది. ఈ రెండు సినిమాల్లో తన క్యూట్ నెస్ తో ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ. కింగ్ నాగార్జున నటించిన ఊపిరి సినిమాతో పరిచయం అయ్యింది అందాల భామ పూజిత పొన్నాడ. కానీ ఆ సినిమా ద్వారా అంతగా గుర్తింపు రాలేదు. ఆతర్వాత అక్కినేని నాగచైతన్య ప్రేమమ్ సినిమాలో కాలేజ్ స్టూడెంట్ గా కనిపించింది. ఈ రెండు సినిమాల్లో తన క్యూట్ నెస్ తో ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ. ఆతర్వాత మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా నటించిన రంగస్థలం సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది పూజిత. రంగస్థలం సినిమాలో ఆది పినిశెట్టి ప్రేయసి గా కనిపించింది. సినిమాలో ఆమె కనిపించేది కొంతసేపే అయినా కూడా తన అందంతో నటనతో కట్టిపడేసింది పూజిత. ఆతర్వాత మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా నటించిన రంగస్థలం సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది పూజిత. రంగస్థలం సినిమాలో ఆది పినిశెట్టి ప్రేయసి గా కనిపించింది. సినిమాలో ఆమె కనిపించేది కొంతసేపే అయినా కూడా తన అందంతో నటనతో కట్టిపడేసింది పూజిత. రామ్ చరణ్ రంగస్థలం సినిమా తర్వాత వరుస అవకాశాలు అందుకుంది ఈ చిన్నది. ఆ తర్వాత రాజ్ తరుణ్ రాజుగాడు, బ్రాండ్ బాబు, హ్యాపీ వెడ్డింగ్, రాజశేఖర్ కల్కి, వేర్ ఈజ్ వెంకట లక్ష్మి, రన్, మిస్ ఇండియా, కథ కంచికి మనం ఇంటికి, ఓదెల రైల్వే స్టేషన్ సినిమాల్లో మెప్పించింది. రామ్ చరణ్ రంగస్థలం సినిమా తర్వాత వరుస అవకాశాలు అందుకుంది ఈ చిన్నది. ఆ తర్వాత రాజ్ తరుణ్ రాజుగాడు, బ్రాండ్ బాబు, హ్యాపీ వెడ్డింగ్, రాజశేఖర్ కల్కి, వేర్ ఈజ్ వెంకట లక్ష్మి, రన్, మిస్ ఇండియా, కథ కంచికి మనం ఇంటికి, ఓదెల రైల్వే స్టేషన్ సినిమాల్లో మెప్పించింది. అలాగే మాస్ మహారాజ రవితేజ రావణాసుర సినిమాల్లో కీలక పాత్ర పోషించింది. కానీ ఆ సినిమా కూడా పెద్దగా విజయం సాధించలేదు. దాంతో ఈ ముద్దుగుమ్మకు అనుకుంత క్రేజ్ మాత్రం రావడం లేదు. వరుసగా సినిమాలు చేస్తునా.. అందం అభినయం రెండూ ఉన్న కూడా ఈ అమ్మడికి అంతగా గుర్తింపు రావడంలేదు. అలాగే మాస్ మహారాజ రవితేజ రావణాసుర సినిమాల్లో కీలక పాత్ర పోషించింది. కానీ ఆ సినిమా కూడా పెద్దగా విజయం సాధించలేదు. దాంతో ఈ ముద్దుగుమ్మకు అనుకుంత క్రేజ్ మాత్రం రావడం లేదు. వరుసగా సినిమాలు చేస్తునా.. అందం అభినయం రెండూ ఉన్న కూడా ఈ అమ్మడికి అంతగా గుర్తింపు రావడంలేదు. ఇటీవలే పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన హరిహర వీరమల్లు సినిమాలో పూజిత కనిపించి ఆకట్టుకుంది. అలాగే ఓ తమిళ సినిమాలోనూ నటిస్తోందీ అందాల తార. తాజాగా సోషల్ మీడియాలో కొన్ని క్రేజీ ఫోటోలు షేర్ చేసింది పూజిత.. ఈ ఫోటోలకు నెటిజన్స్ ఫిదా అవుతున్నారు. ఇటీవలే పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన హరిహర వీరమల్లు సినిమాలో పూజిత కనిపించి ఆకట్టుకుంది. అలాగే ఓ తమిళ సినిమాలోనూ నటిస్తోందీ అందాల తార. తాజాగా సోషల్ మీడియాలో కొన్ని క్రేజీ ఫోటోలు షేర్ చేసింది పూజిత.. ఈ ఫోటోలకు నెటిజన్స్ ఫిదా అవుతున్నారు.